అంతలోనే హైమావతి చాటంత మొహంతో స్వీట్లు పట్టుకొస్తూ... "రిషూ! మనం చైతూ కోసం చూసిన పెళ్ళి సంబంధం వారు ఫోన్ చేశారట. అబ్బాయి సిద్ధూ ఒక నెల సెలవు పెట్టి UK నుంచి వస్తున్నాడు కనుక ముహూర్తాలు కూడా పెట్టించేయమని ఫోన్ చేశారట. మీరలా పెళ్ళారో లేదో, మీ అమ్మావాళ్ళు ఫోన్ చేసి విషయం చెప్పి వెంటనే బయల్దేరారు. నేనూ శాస్త్రిగారికి ఫోన్ చేసి ముహూర్తాలు అన్నీ కనుక్కున్నాను. జాతకాలూ చూపించాను. గుణాలవీ చక్కగా నావీ, తాతయ్యవీ కలిసినట్టుగానే కలిసాయి. ఒసే రిషూ! నువ్వూ, విష్ణూ కలిసి నన్నూ, తాతయ్యను ఏడిపించారు కదూ... ఇకపై అక్కా, బావను మీరిలాగే ఏడిపిద్దురు గానీ...." వింటున్న అందరూ ఒక్కసారిగా హాయిగా నవ్వేశారు. లిప్తక్షణం పాటు చైతూ మొహంలో కదలాడిన శంక మాత్రం రాధాకృష్ణగారి దృష్టిని దాటిపోలేదు.

సాయంత్రం వరకూ ఆహ్లాదంగా ఉన్న ఆకాశం మెల్లిగా మబ్బులు పట్టింది. సన్నగా చిరుజల్లు పడుతూంటే, కిటికీ నుంచి బయటకు చూస్తూ, చిన్నగా మొదలైన ఆలోచనల జల్లులో తడుస్తూంది చైతూ!

అమ్మమ్మ అన్న మాట చెవుల్లో పదే పదే వినబడుతుంది. అక్కా, బావ ఇలాగే వాదులాడుకుంటారు అనేగా అర్థం?! అమ్మమ్మ అంటే ఫర్లేదు. తనతో పోలిస్తే ఘటికురాలే. తాతయ్య ఒక మాట అన్నా, రెండు మాటలతో అక్కడికక్కడే సరిపెడుతుంది. తమలపాకుతో తమరొకటంటే తలుపు చెక్కతో నేనొకటి అంటాను! అన్నట్టుగా సాగుతుంది కనుక అన్యోన్యంగా ఉంటారు. ఇద్దరూ ఒకేలా ఆలోచిస్తారు. తొందరగా బాధ్యతలు తీరిపోవటంతో, వాళ్ళు చేయని తీర్థయాత్రలు లేవు. ఇక వాళ్ళు దగ్గరుండి చేయించిన పూజలు, దానాలు, పెళ్ళిళ్ళు మొదలైన ధర్మ కార్యాలకు లెక్కే లేదు. అమ్మమ్మా, తాతయ్య శివపార్వతుల్లా అక్కడ నిలబడితే చాలు ఎలాంటి శుభకార్యమైనా సజావుగా సాగుతుందని బంధువులంతా భావిస్తారు. ఇద్దరికి ఇద్దరూ, యాక్టివ్ గా, పర్ఫెక్ట్ గా ఉంటారు. తాతయ్యతో మాట్లాడటం అంటే నడిచే వికీ పీడియా తో మాట్లాడినట్టే! ఎక్కడలేని ఉత్సాహం వచ్చేస్తుంది. ఇక అమ్మమ్మతో ఉంటే చాలు పాజిటివ్ ఎనర్జీ మనలని చుట్టేస్తుంది. ఇన్ని గొప్ప లక్షణాలున్నాయి, ఎంతో మంది వీరిని అభిమానించినా, తాతయ్య అమ్మమ్మను ఏదో ఒకటి అంటారెందుకు?! ఇంతేనా భార్యభర్తలంటే? ఇంతవరకు ఎవరినీ పల్లెత్తుమాట అనని నేను రేపు పెళ్ళయ్యాక, నన్ను ఏమైనా అంటే మాట పడవలిసిందేనా?? ఎన్నో ఆలోచనలతో

సతమతమవుతున్న మనసును నిద్రాదేవి కరుణించలేదు.

ఆ రోజు తర్వాత, ఏ ఇతర ఆలోచనలకూ సమయమైనా లేకుండా రోజులు దొర్లిపోయాయి. అమ్మా నాన్నలకి ఉన్న బంధుబలంతో, 3 వారాల్లో పెళ్ళి నిరాటంకంగా, అత్యంత ఘనంగానూ జరిగింది. సిద్ధూది కూడా తనలాగే నెమ్మది స్వాభావమని ఊహించిన చైతూ అతను కెరీర్ విషయంలో, ఇతర విషయాల్లో చాలా నిక్కచ్చిగానూ, ఖచ్చితంగానూ ఉండటం గమనించింది. తనతో మాత్రం మృదువుగానే ఉండటంతో ఏ సమస్యా రానేలేదు.

***చూస్తూనే దేశం కాని దేశంలో కొత్త జీవితం మొదలు పెట్టి ఎన్నో యేళ్ళు గడిచిపోయాయి.***

ముగ్గురు పిల్లల తర్వాత విచిత్రంగా తనలోని మార్పో, మరి పరిస్థితుల ప్రభావమో, పెంపకం విషయంలో అతి గారాబం పనికి రాదంటూ తను మాటిమాటికీ సిద్ధూని ఏదో ఒకటి అనటం మొదలయ్యింది. దానికి ప్రతిగా సిద్ధూ తనని విమర్శించటం ఎక్కువవుతూ వస్తుంది. పిల్లలను ఒక మాట అనగానే పరిగెత్తుకు రావటం, కలుగజేసుకోవటం తో మాటలు రువ్వుకోవటం అనే ప్రక్రియ ఇంట్లో తనకు తెలియకుండానే ప్రవేశించింది.

తల్లిగా తన మాటే పిల్లల విషయంలో కరెక్ట్ అనే అహం అంతర్లీనంగా తనలో ఉన్న విషయం తెలీనేలేదు చైతూకి. సిద్ధూ ఏ మాట మాట్లాడినా పదిరకాల అర్థాలు స్ఫురించటం, ఘాటుగా స్పందించటం... తన స్వభావానికి విరుద్ధంగా తాను ప్రవర్తిస్తున్న విషయం చైతూకి తెలీనేలేదు. ఎంతసేపూ మాటపడకుండా రక్షించుకోవాలనే ప్రయత్నంలో సిద్ధూతో అనవసరమైన వాదనలకు దిగుతున్న విషయం గమనించలేకపోతుంది.

ఈ పరిస్థితుల్లో అమ్మమ్మకి ఆరోగ్యం బావుండట్లేదన్న విషయం తెలిసి ఇండియాకి బయల్దేరింది చైతూ.

ఎప్పుడూ కళకళలాడుతూ కనిపించే అమ్మమ్మని అనారోగ్యంగా చూడటం అతి కష్టమయ్యింది చైతూకి. నిశ్శబ్ధం భరించలేకుండా ఉంది... నందనవనంలోనూ నిశ్శబ్ధముంటుంది కానీ అది మనసుని ఆహ్లాదపరిచే నిశ్శబ్ధం. కీకారణ్యంలో చిక్కుకున్నప్పుడు మాత్రం ఆ నిశ్శబ్ధం భరించరానిది... భయంకరంగా ఉంటుంది. వాళ్ళిద్దరూ సరదాగా మాటలు విసురుకునే రోజులు ఎంత బాగుండేవో?! అనిపించింది.

అమ్మమ్మకి ఆరోగ్యం బాలేదని తెలుసు కానీ... మరీ ఇలా మంచానికి అతుక్కున్నంతగా లేవలేకపోతుంది అనే బాధ మనసుని మెలితిప్పుతుంది. అక్కడికీ తామున్నామన్న ధైర్యం అందిస్తూ నవ్వుతూ ఉండబోయింది. కానీ తనది తనకే అది నటనని తెలుస్తూనే ఉంది. అటువంటి సమయంలోనూ, ఆవేదనంతా దిగమింగుకుని అసలు సిసలైన ఆశావాదిలా సహజంగా, స్వచ్ఛంగా నవ్వుతూ నవ్విస్తూ అమ్మమ్మ అవసరాలు తీరుస్తున్న తాతయ్యని చూసి విస్తుపోయింది చైతూ.

రాత్రి, పగలు తేడా లేకుండా అమ్మమ్మ అవసరాలు చూస్తున్న తాతయ్యని చూస్తే అబ్బురంగా అనిపించింది చైతూకి. అమ్మ, పిన్ని, తనూ...ఇంతమంది ఉన్నా, ఏ రాత్రి తనకే అవసరం వస్తుందో అని కనిపెట్టుకుని ఉన్న తాతయ్యని చూస్తే, వాళ్ళ అనుబంధం ఎంత గొప్పదో అర్థమవుతుంది చైతూకి.

తాతయ్యతో అదే మాట అంది తను. "పిచ్చి చైతూ...అమ్మమ్మని సరదాగా ఏదో ఒకటి అంటూ ఏడిపించటం నా తరహా కమ్యూనికేషన్. అలా నవ్విస్తూ, ఏడిపించటం కూడా తనతో ఏదో ఒకటి మాట్లాడటానికే.

మరి ఏమి చేయను, తనతో మాట్లాడకుంటే ఏదీ తోచదు నాకు" అంటున్న రాధాకృష్ణ గారి కళ్ళు అప్రయత్నంగా చెమర్చటం, అది గమనించిన అమ్మమ్మ మౌనంగా ఆ కళ్ళు తుడవటం చూస్తుంటే చైతూకి వాళ్ళ ఇద్దరి ప్రేమ ఎంత గొప్పదో అర్థమయ్యింది... వాతావరణాన్ని తేలిగ్గా మార్చేయటానికి, తిరిగి రాధాక్రిష్ణగారే అన్నారు" అయినా నేనేనా ఏంటీ? సిద్ధార్థ మాత్రం చేయలేదూ... నీ డెలివరీల కోసం వెళ్ళి వచ్చాక మీ అమ్మ చెప్పిందిలే." వెంటనే వాణి అందుకుంది "అవును, అతనూ ఇంతే! నీ తల్లినైన నాతో సమానంగా సేవలు చేసాడు...నీ సర్జరీ టైంలో..."!

ఒక్కసారిగా చైతూకి ఈమధ్య ఇంట్లో జరుగుతున్న స్వల్ప మార్పులు గుర్తొచ్చాయి. తను వచ్చేటప్పుడు సిద్ధూ తనతో వస్తానంటే "అక్కడైనా ప్రశాంతంగా ఉండాలి అనుకుంటే, ఇప్పుడు అక్కడికీ తయారవుతారా?! " అనేసింది. పాపం ఎంత హర్ట్ అయ్యాడో కదా? అనిపించింది. కానీ అంతలోనే అతను విసురుగా మరోటి అనటం గుర్తుతెచ్చుకుని కరుగబోతున్న మనసుని చటుక్కున పట్టి ఆపి గట్టిగా కట్టి పడేసింది. ఎంతయినా తాతయ్యలా సరదాగా ఏడిపించే మాటలా తననేవి? అనుకుంటూ మెల్లిగా రియలైజ్ అవబోతున్న మెదడునీ "పోలికే లేదు" అనుకుని, అలాగే ట్యూన్ చేసి మరీ కట్టడి చేసింది. తను మొదలుపెట్టకపోతే అతనూ అనేవాడు కాదనే తర్కం మెదడుకి తట్టకుండా ఆపింది కానీ, హృదయం తన పరిధిలో తాను, ఆ పాయింటుని పదిలంగా అందుకుని భద్రంగా రికార్డుల్లో దాచేసిందని చైతూకి తెలీకుండా ఉంటుందా?!

తెల్లారింది మొదలు అమ్మమ్మని పరామర్శించటానికి వచ్చే బంధువులను, మిత్రులనూ చూస్తుంటే ఇంత మంది అభిమానం సంపాదించుకున్న వీళ్ళు ఎంత ధన్యులో కదా అనిపించింది చైతూకి.

నిజమే మరి... ఎవరింట్లో ఏ కార్యమైనా... కష్టమనుకోకుండా అంతా తామై నిలబడి సవ్యంగా నడిపించేవారెంతమంది ఇప్పుడు?! అలా చేసినందుకు అమ్మమ్మ మంచితనాన్ని గుర్తించి తన అనారోగ్య దశలో తనకి మేలు జరగాలంటూ అమ్మమ్మ కోసం ఆరాటపడేవారిదీ గొప్ప మనసే! ఇలా ఆలోచనల్లో ఉండగానే, అమ్మమ్మ గదిలో ఉన్నవ్యక్తిని చూసి ఆశ్చర్యపోయి పలకరించింది చైతూ..." ధరణీ! నువ్విక్కడ? ఎప్పుడు వచ్చావు?" అంటూ ప్రశ్నల వర్షం కురిపించింది.

ధరణి కూడా ఊహించలేదేమో చైతూ ఇక్కడే ఉంటుందని... "నువ్వెప్పుడొచ్చావు, అమ్మమ్మ ఏ ఫంక్షన్ కీ రాకపోవటంతో నీ సంగతులీమధ్య తెలీట్లేదు" అంటూ చైతూతో పాటుగా మేడమీదికెళ్ళింది. ఎన్నో రోజుల తర్వాత కలుసుకున్న స్నేహితురాళ్ళిద్దరూ ఆశ్చర్యం నుంచి తేరుకున్నాక చైతూ అడిగింది..."ఎక్కడో న్యూజెర్సీలో ఉన్నావని అమ్మమ్మ చెప్పింది కానీ, నీ నంబర్ ఎంత ప్రయత్నించినా దొరకలేదు. ఇక్కడికి ఎప్పుడొచ్చావు? వెకేషన్ టైం కూడా కాదు? అందరూ బావున్నారా? ఎవరిదైనా పెళ్ళా?!" అంటూ ప్రశ్నల వర్షాన్ని తిరిగి మొదలుపెట్టింది.

ధరణి కొంచెం నిర్లిప్తంగా అంది..."పెళ్ళీ కాదు, జబ్బూ కాదు. నేనే శాశ్వతంగా వచ్చేశాను. తిరిగి వెళ్ళట్లేదు. ఇక్కడే ఉండిపోదామని" చైతూ నమ్మలేనట్టు అడిగింది..."నేను అంటున్నావు? మీ వారు-విక్రం? మరి?!" ... ధరణి ఆ పేరు కూడా సహించనట్టుగా "మేము విడిపోయామే. అందుకే వచ్చేశాను" అంది. నెత్తి మీద పిడుగులు పడ్డట్టుగా అనిపించింది చైతూకి. ధరణి చిన్నప్పటినుంచీ తెలుసు చైతూకి. ఏదో చుట్టరికంతో

అమ్మమ్మే ఇక్కడకు వచ్చినప్పుడు పరిచయం చేసింది చిన్నప్పుడు. ఒకే ఈడు వారవటం, ఆ తర్వాత ఇంజనీరింగ్ చేసేటప్పుడు ఒకే కాలేజ్ లో, ఒకే హాస్టల్ లో ఉండటంతో మంచి స్నేహితురాళ్ళయ్యారు. ధరణి- పేరుకి తగ్గట్టుగానే భూదేవి లాంటిదే. బహుశా తన పేరు పెట్టుకున్నందుకు ప్రతిగా తనకున్న ఓపిక, ఓరిమి ఇచ్చిందేమో ఆ భూమాత, అసలు తనకి కోపం అనే పదానికి అర్థం తెలుసా అన్నట్టుగా ఉండేది తన స్వభావం. చదువులో ముందుండేది. అందం సంగతి చెప్పక్కర్లేదు. బంగారుబొమ్మ అంటారు తనని తెలిసినవారందరూ ఎవరైనా గిల్లి కజ్జం పెట్టుకున్నా, తను మాత్రం చూసీ చూడనట్టే ఉండేది. మృదువుగా ఉంటూ, కలలోనైనా ఎవ్వరినీ నొప్పించని ధరణి సంసారం లో సమస్యలా?! నమ్మలేకపోయింది చైతూ?

పాత కాలం సినిమాల్లో, భర్త ఎలాంటివాడైనా బాగుచేసుకునే పాత్రల్లో సావిత్రి లాంటి నటీమణులు ప్రదర్శించింది నటనే కానీ... ధరణికి మాత్రం నిజ జీవితంలో కూడా ఆ నేర్పూ, ఓర్పూ రెండూ ఉన్నాయి...మరి అలాంటి తను తెగతెంపులు చేసుకుందంటే...నమ్మశక్యం కావట్లేదు చైతూకి... అదే విషయం అడిగింది. ధరణి కాసేపు నిశ్శబ్దంగా ఉండి... మెల్లిగా అంది "సినిమాల్లో దర్శకుడి వివేచనకి అనువుగా, ప్రేక్షకుల అభిరుచికి అనుగుణంగా భర్త పాత్రలో మార్పు వచ్చి భార్యపాత్రని ప్రేమిస్తాడేమో. కానీ, నా జీవితం సినిమా కాదు, ఎంత ప్రయత్నించినా, ఎంత ప్రేమించినా, ఎంత మార్చాలన్నా, నాకై నేను మారాలన్నా సాధ్యమవలేదు. పుట్టుకతో వచ్చిన స్వభావం అంత తేలిగ్గా మారదని అర్థమయ్యాకే ఈ కఠిన నిర్ణయం తీసుకున్నాను."

ఎక్కువగా ప్రశ్నలడిగితే ఎక్కడ స్నేహితురాలు నొచ్చుకుంటుందో అని అడగలేక మనసులో సుడులు తిరుగుతున్న ప్రశ్నలకు సమాధానం దొరకక చైతూ మౌనం దాల్చింది.

ఆ విషయం అర్థమయిన ధరణి తిరిగి తనే మొదలు పెట్టింది... "విక్రం పెరిగిన వాతావరణ ప్రభావం...ఆడవాళ్ళంటే చులకనా భావం. అయినా అర్థం చేసుకుని ప్రవర్తించేదానిని. తనకు నచ్చిన మనుషులైతేనే మాట్లాడాలి. నాకంటూ ఫ్రెండ్స్ ఉండకూడదు. నేను పొరపాటున ఎవరితోనయినా ఎక్కువసేపు మాట్లాడితే..."ఆడవాళ్ళకి కబుర్లు తప్ప పనీ, పాట లేదు" అంటూ చాలా కటువుగా మాట్లాడేవాడు. సమాన హక్కులూ...వగైరాలూ...ఇలాంటి ఏ ఆశలూ లేవు చైతూ, నాకు! అతను ఒక మాములు మనిషిలా సంస్కారవంతంగా ఆలోచిస్తే చాలనుకునే దాన్ని. కానీ, అతనిలో ప్రతీ కోణం అర్థంకాని మిస్టరీ. విపరీతమైన అసహనం. ఏ పని చేసినా వంకలు పెట్టేవాడు.. అతనికి ఏమి నచ్చుతుందో, ఎలా చెయ్యాలో, ఏ వస్తువు ఎక్కడ కనబడితే కోపంతో నోటికి వచ్చిన మాటలతో బాధ పెడతాడేమోనని అంటాడో నని ప్రతీ క్షణం భయంగా, నరకంగా మసిలేదాన్ని... మంచి బట్టలు వేసుకుంటే "ఈ కొత్త వేషమేంటీ?!" అనేవాడు. వేసుకోకుంటే "ఏబ్రాసిమొహం" అనేవాడు. ఏదైనా ఆఫీస్ సమస్యలేమోనని లాలనగా మాట్లాడితే చీదరించుకోవటమే తప్ప సమాధానం ఉండేది కాదు. సరే, ఈ మనిషి స్వభావం ఇంతే. ఇతనికి నా ప్రేమ, పలకరింపు అవసరం లేదు అనుకుని మౌనంగా ఉంటే అది ఇంకా నేరం. ఏమి చేసినా దానికి తిరస్కారమైన మాటలు. అతనికి ప్రపంచంలో ఏ అమ్మాయి మీద సదభిప్రాయం లేదు. "ఈ రోజుల్లో ఆడాళ్ళకి పనేముంటుంది." లాంటి బేస్ లెస్ మాటలు వింటూంటే విసుగొచ్చి ఎప్పుడైనా

సమాధానం చెబితే..."నోర్మూసుకో, ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడు, నాకు ఎదురు మాట్లాడుతూ వాదించావంటే ఇంటినుంచి పెళ్ళగొడతాను. మీ ఇంటికి పెళ్ళిపో" ఇలా సాగేవి అతని మాటలు. అతనికి చదువేకానీ సంస్కారం లేదు. ఒక్కోసారి అతని స్వభావానికి దేన్నీ ఇష్టపడకుండా బతికేస్తున్నాడని జాలి పేసేది. కానీ నేనంటే ఏ మాత్రం ఇష్టం ఉన్నా, ఆ విషయం ఏ ఒక్కసారి అర్థమయ్యేలా ప్రవర్తించినా ఎన్ని లోపాలున్నా భరించేదాన్ని. అసలు ఇవన్నీ వదిలి అతని నైజాన్ని భరించాలనే అనుకున్నాను కానీ... నాకు ఏ కంఫర్ట్స్ ఉన్నా భరించలేని వాడు, నేను సంతోషంగాఉంటే చూడలేని వాడు, నా కోసం ఏ చిన్న పని చేయటం ఇష్టం లేని వాడు, అసలు, టోటల్ గా...నేను చస్తే అతనికి ఏబాధా ఉండదని నా ముందే రోజుకొకసారైనా అని బాధపెట్టే శాడిస్ట్ కోసం ఎందుకు తాపత్రయపడాలి? అనిపించడం మొదలయ్యింది. అదృష్టమో, దురదృష్టమో... పిల్లలు కూడా కలుగలేదు. పిల్లలు పుట్టి, అతని పెంపకంలో పెరిగి, తిరిగి నాలాంటి మరో అమ్మాయి బాధపడే అవకాశంలేకుండా దేవుడు నాకు మంచే చేశాడు. నా కోసం నేను తీసుకునే నిర్ణయం ఎవరినీ నష్టపరచదు అనే ఆలోచనతో ప్రశాంతంగా జీవించాలని నిర్ణయం తీసుకున్నాను.

నేను స్థిరనిర్ణయానికి వచ్చాక మాత్రం ఒకరోజు అతను అన్నమాటలకు ప్రతిగా సమాధానం చెప్పాను. నేను ఊహించినట్టుగానే "నన్ను అడిగే ధైర్యమా నీకు, ఇంటి నుంచి పెళ్ళిపో" అన్నాడు. ఆ మాట కోసమే ఎదురుచూస్తున్న నేను ఫ్రెండ్ వాళ్ళింటికి పెళ్ళిపోయాను. ఇక్కడికి టికెట్ కొనుక్కుని శాశ్వతంగా వచ్చేశాను."ధరణి ఇవన్నీ చెబుతూంటే ఇలాంటి మనుషులని కథల్లో చూడటమే కానీ నిజంగా ఎప్పుడూ చూడని చైతూ మంత్రించిన బొమ్మలా స్తబ్ధుగా అయిపోయింది.

ధరణి "పెళ్ళొస్తాను, మళ్ళీ తీరిగ్గా మాట్లాడుకుందాము" అంటూ పెళ్ళిపోబోతూంటే, బాధగా చూసింది. చైతూ పరిస్థితి అర్థమైన ధరణి మాత్రం... "నా గురించి దిగులు పడకు, చైతూ! మంచే జరిగింది, ఇప్పటికైనా బయటపడ్డాను, సంతోషించవే...బై...మళ్ళీ కలుద్దాము."అంటూ పెళ్ళిపోయింది.

చైతూ అలా అచేతనావస్థలోనే కూర్చుండిపోయింది.

చిన్న, చిన్న మాటలు కూడా తానంటే తప్ప అనని సిద్ధూ గుర్తొచ్చాడు. ఒక్కసారైనా చిన్న పరుషపు మాట అని ఎరుగడు. ఎంతసేపూ పిల్లల గురించి, తన గురించి ఆలోచించే సిద్ధూని తలచుకుంది... ***"అమ్మాయిలంటే ఒక ఇందిరా గాంధీలానో, ఇంద్రా నూయీ లానో డైనమిక్ గా ఉండాలి, ఆకాశంలో సగం కాదు, ఆకాశాన్నే చేతిలో బంధించగలమన్నంత కాన్ఫిడెంట్ గా ఉండాలి."*** అంటూ పదే పదే మోటివేట్ చేస్తూ, తనలో పిరికితనాన్ని, ఉదాసీనతని దూరం చేసిన సిద్ధూ గుర్తొచ్చాడు. "ఛ, పోలికే లేదు" ఈ సారి మాత్రం గట్టిగానే అనుకుంది. మెలమెల్లగా చైతూ మనసుకి పట్టిన మబ్బులు వీడసాగాయి. ఇక ఆపై చైతూ సిద్ధూ తో అనవసరపు కయ్యాలకు దిగకూడదని, పిల్లల విషయంలో ఒక మాట చెప్తే మన్నించాలే కానీ, కోరి కోరి అహంభావాలతో, ఇంతకుముందులేని ఈగో లతో చిలికి చిలికి గాలివానలా చేసి తన ప్రశాంతత పోగొట్టుకోవద్దని గట్టి నిర్ణయం తీసుకుంది. అమ్మమ్మ ఆరోగ్యం మెరుగవుతున్నట్టే అనిపించటంతో, ఆఫీస్ లో తీసుకున్న సెలవులు అయిపోవటంతో తిరిగి UKకి బయల్దేరింది చైతూ. ఇండియా పెళ్ళి వచ్చినప్పటి నుంచి, చైతూలో మార్పు గమనించిన సిద్ధూ చాలా సంతోషించాడు. చైతూ పాజిటివ్ గా మారటం తో ఇల్లు తిరిగి చిరునవ్వుల పొదరిల్లులా మారిపోయింది. ****

# వేకువలో ఓ కలవో...



A Poem by: Chaitra Tirumalaraju
చైత్రాంజలి తిరుమలరాజు



వేకువలో ఓ కలవో...
ఆ కల రేపిన కోరికవో...
నా ప్రతి శ్వాసకి ఊపిరివో...
ప్రతి పూటా ఉదయించే సూర్యుడివో...

అలపై తాకి నాతో నడిచే సంద్రానివో...
నా కురులను అల్లరి చేసే చల్లని చిరుగాలివో...
చీకటిలో దారిని చూపే వెన్నెలవో...
ఆకాశంలో అందని అందాల తారకవో...



నే రాసే అక్షరాలకి ప్రాణానివో...
అనుక్షణం నా మదిలో నిలిచే ఊహలకు రూపానివో...
ఎవరివో...?
నువ్వెవరివో...??

*







## సిన్నినాటి సాహితీ మిత్రులకు స్వాగతం!

అంతర్వాహిని లా నిరంతరం మన జీవితాల్లో అంతరాళంగా ప్రవహించే భాష- మన మాతృ భాష తెలుగు. ఇది అజంతమైనది, అజరామరమైనది. ఇంత రమ్యమైన భాషలోని సాహితీ ప్రక్రియలకి మన 'తెలుగు వెలుగు 'సంచికలో మరింత చోటు కలిపించాలన్న తపన తో సాహితీ పుటలను పెంచుతుంది మీ తెలుగు వెలుగు. మీలో ఉన్న రచయిత/రచయిత్రి ని మేల్కొలపండి. మీకు తెలుగులో ఏ సాహితీ ప్రక్రియలోనయినా ఉన్న పరిచయాన్ని/ప్రవేశాన్ని 'తెలుగు వెలుగు' సాహితీ పుటల ద్వారా ప్రదర్శించమని ఆహ్వానిస్తున్నాము. ఏ ఇతివృత్తానికి సంబంధించినదైనా సరే, చక్కటి కథనమున్న కథలు, వివాదాంశాలు లేని మరిన్ని చక్కటి కవితలనూ info@tarangini.org కి పంపగలరు.






# సరదాగా...

## ...జంధ్యాల గారి చమక్కులు మరో తరహాలో

జర్నలిస్ట్ ఒక గోల్ కీపర్ ని ఇంటర్వ్యూ చేస్తున్నాడు.

జర్నలిస్ట్: మీరింత సక్సెస్ ఫుల్ గోల్ కీపర్ ఎలా కాగలిగారు!?

గోల్ కీపర్: నా భార్యే నా సక్సెస్ ఫుల్ కెరీర్ కి కారణం!

జర్నలిస్ట్: ఔనా?!

గోల్ కీపర్: అవును. తాను రోజూ నన్ను సాధిస్తూ కోపంతో గిన్నెలూ, గ్లాసులూ, గరిటెలూ విసిరేది. వాటిని లాఘవంగా పట్టడం అలవాటయ్యి, ఇలా ఈ ప్రొఫెషన్ లో షైన్ అవుతున్నాను!



జర్నలిస్ట్:




ఫన్నీ ప్రోమో!

కళ్ళ డాక్టర్: ఇదిగోమ్మా! ఈ కళ్ళజోడు పెట్టుకుంటే ఏ బుక్ ఐనా శుభ్రంగా చదువగలవు...

ఆలియా భట్ : నిజమా! ఇన్నాళ్ళు తెలుగు రాక, తరంగిణి 'తెలుగు వెలుగు' మిస్ అయ్యాను. ఇప్పుడు మొత్తం చదివేయొచ్చన్న మాట!

మహేష్ భట్: బేటీ! తెలుగు రావాలంటే కళ్ళజోడు సరిపోదు. 'తరంగిణి తెలుగు పాఠశాల'లో జాయిన్ అవ్వాలి! నిన్ను పాఠశాల పంపుతాను.





ఆలియా: నీకు తెలుసా? బాలీవుడ్ లో నాకే పవర్ ఎక్కువ!

చిన్ని: నిజమా?! ఇన్నాళ్ళ నుంచీ ఎప్పుడూ తెలీలేదే?!

ఆలియా: నాకూ తెలీదే! మొన్న కళ్ళ డాక్టర్ చెప్పేవరకూ...





Bablu decided to do his research on 'long life' and interviewed few old people too. While he prepared his report, he concluded it with below statement: Birthdays are good for health. Because, Studies said that the people who have more birthdays live longer! LOL!





After reading this Sentence, You will realize that the the brain doesn't recognise second 'the'!

*NOMOPHOBIA is new phobia reported in modern generations which means- Phobia of being without mobile phone OR losing signal of it.*





The "BRIDE" word comes from an old Proto-Germanic word meaning "To Cook"! *Hmm... Makes sense!* ☺

# తరుణీ తరంగిణి!

## ***Just for Moms...!***

ప్రతీ అమ్మాయినీ 'రాణీ లక్ష్మీ భాయి ' లా పెంచాలి అని ఒక పెద్దాయన సెలవిస్తే విని, మన దేశ చరిత్ర చదువుకోని ఒక పెద్దావిడ ..."ప్రత్యేకంగా పెంచటమెందుకు...మన దేశంలో పుట్టిన చాలామంది అమ్మాయిలు ఎలాగూ రాణీ లక్ష్మీ భాయిలే కదా...?! గారాబంగా పుట్టింట్లో ఉన్నంత కాలం 'రాణీ' లా..., కట్నం తీసుకొస్తూ మెట్టినింట్లో అడుగు పెట్టేప్పుడు 'లక్ష్మీ' లా, ఆ తర్వాత భర్తా, పిల్లల బాగోగులు ప్రతీ క్షణం చూస్తూ 'భాయి '(పనిమనిషి అని అర్థం)లా ...అన్నీ కలిపి 'రాణీ లక్ష్మీ భాయి ' లా మారటం ప్రతీ అమ్మాయి జీవితంలో జరిగేదే కదా...! " అని అమాయకంగా ప్రశ్నించిందట. చరిత్ర చదువుకోకున్నా జీవితాన్ని కాచి వడబోసి మరీ చదువుకున్న ఆ పెద్దావిడ మాటలు వాస్తవసమీపాలు. ఏ సమయంలో ఏ రూపంలోకైనా ఈజీ గా ట్రాన్స్ ఫాం అయ్యే ఓర్పు ఆడవారికే సొంతం. ఏ సందర్భంలోనయినా...అవతలి వ్యక్తిని నొప్పించకుండా ఒప్పించే నేర్పు ఆడవారికే సాధ్యం కదా.

అందుకే కాబోలు దేవుడు కూడా ఇలా ఇంటినీ, ఇంటిపేరునీ మార్చుకునే బాధ్యత ఇంతులపైనే ఉంచాడు. ఎప్పటికప్పుడు వివిధ పాత్రల్లో ఒదిగిపోయే ఏ అమ్మాయైనా మరే దశలో కన్నా కూడా 'అమ్మ 'పాత్రలో ఎక్కువ ఆనందపడుతుందేమో. అమ్మ పాత్రలో ఆనందంతో పాటు ఆందోళన కూడా ఎక్కువే అనుభవిస్తుంది! కారణం- తను ఏ విషయంలో బాధపడినా, అది తనను మాత్రమే బాధపెట్టే అంశం అయి ఉంటుంది. అది తనకు తాను పరిష్కరించుకోగలుగుతుంది. కానీ తనకన్నా పిల్లలను ఎక్కువగా ప్రేమించే స్వభావం వల్లేమో మరి! పిల్లల విషయాలే ఆనందాన్నయినా, ఆందోళనయినా ఎక్కువ మోతాదులో అమ్మమనసుని ప్రభావితం చేస్తాయి. అమ్మ మనసనే ఏమిటి? మిగతా విషయాల్లో, మేరు పర్వతమంత ఎత్తుకి ఎదిగి, ఆ కొండంత కఠినంగా ఉన్నా...పిల్లల విషయంలో నాన్న మనసూ వెన్నముద్ద, మంచుముద్ద లాంటిదే. వెన్నంటి నాన్నమంచి మనస్సులకి నమస్సులు మరువగలమా మనం...?! కానీ నాన్నలు అట్టే ఆందోళన బయటపడనీయరు కనుక...అందులోనూ ఆందోళన పదమంటే మగవారికి పెద్దగా గిట్టదు కనుక...ఎంచక్కా...మన తరుణులకే ప్రత్యేకమైన మన తరుణీ తరంగిణి పేజీల్లో అమ్మ మనసు గురించే మాట్లాడుకుందాము. అందులోనూ, మదర్స్ డే మాసం కదా ఈ 'మే' మాసం ... అందుకన్న మాట! ఇంతకీ ఎక్కడున్నాము మనం....ఆ...అమ్మ మనసు -ఆందోళనే కదూ...



అలా...

పిల్లలు పుట్టటం మొదలు...వాళ్ళకే సమస్యా రాకూడదన్న ఆరాటంతో ఆందోళన పిసరంత ఎక్కువే అనుభవిస్తుంది. పుట్టినప్పటినుంచీ...కాదు, కాదు...పుట్టకముందే మొదలవుతుంది ఈ ఆరాటం. కడుపులో ఉన్నప్పుడు, ప్రతీ పూటా పాపాయి సంపూర్ణ ఆరోగ్యంతో పుట్టాలని కోరుకుంటుంది. పుట్టాక పాపాయికి ఏ ఇబ్బందీ లేకుండా ప్రతీ అవసరం తీర్చాలని అందుబాటులో ఉంటుంది. పెరిగి పెద్దవుతూంటే, ప్రతీ దశలో, ప్రతీ మైలురాయినీ(MileStone) సరయిన సమయంలో చేరుకోవాలని కోరుకుంటుంది. అన్నీ అయ్యాక అసలు సంగతి- స్కూలింగ్ మొదలవుతుంది. ప్రతీ సబ్జక్ట్ లోనూ గ్రేడ్స్ బాగుండాలి, వారి భవిష్యత్తు బాగుండాలి... ప్రతీ ఆశా పిల్లలే, ప్రతీ శ్వాసలోనూ ఆ తపనే!



అలాగని, చదువులో ఎవరికీ తీసిపోకుండా దూసుకుపోతుంటే మాత్రం కుదుటపడుతామా?!హైస్కూల్ కి వచ్చినప్పటినుంచీ, పీర్ ప్రెషర్ తో పిల్లలు ఏ ఆకర్షణావలయంలో చిక్కుకుంటారో?! అని చింత ఉండదూ?!

హైస్కూల్ వరకూ పిల్లలను చక్కగా, మనకు అనుగుణంగా పెంచటం ఒక ఎత్తయితే, ఈ సున్నితమైన హైస్కూల్ మలుపు తరువాత జీవితంలో స్థిరపడేవరకూ అంతే చక్కటి పేరెంటింగ్ చేయటం మరో ఎత్తు. చిన్నప్పుడు మనం చెప్పినట్టు వింటారు. పెద్దవుతుంటే ఫ్రెండ్స్ చేసినట్టు చేద్దామనుకుంటారు. తప్పో, ఒప్పో మన తరానికి తెలుసు కనుక ఒప్పు బాట వదలలేదు. కానీ...మనకు తప్పనిపించిన విషయాలు పిల్లలకు తప్పనిపించకపోగా...తప్పనివనిపిస్తాయేమో అనుకుంటూంటే మొదలవుతుంది మానసిక సంఘర్షణ. అమ్మ చాటునున్న పిల్లలు అంతలోనే పెద్ద ఆరిందాలయిపోయి మన ఆలోచనలు తప్పంటారే, అప్పుడు మొదలవుతుంది మరింత ఆలోచన. దూరమే ఆలోచిస్తున్నామో, అనవసరంగా చింతిస్తున్నామో మనసుకి తెలిసేంతలోనే చింత వేళ్ళూనుకుని చెట్టంత్తై పెరిగి తిష్టవేసుకుంటుంది మనసులో. అమ్మాయే కానీ, అబ్బాయే కానీ... అంతవరకూ కళ్ళలో పెట్టుకుని కనుపాపల్లోనే చూసుకున్న పిల్లలను వేయి కళ్ళతో గమనించాలంటే అమ్మలకు ఆ బాధ వర్ణనాతీతం. సమస్య ఉంది సరే... పరిష్కారం లేదా?! తప్పు ఒప్పులు తెలియజేయాల్సిన బాధ్యత ఎవరిది?! తల్లి దండ్రులదేనా?! తల్లి దండ్రులది మాత్రమే కాదు, మన చుట్టూ ఉన్న సంఘానిది కూడా.

మన విషయానికి వస్తే, మనం ఉంటున్న ఈ విదేశం కాని స్వదేశంలో/ స్వదేశం కాని విదేశంలో కూడా మనం స్వచ్ఛమయిన భారత దేశం యొక్క, అచ్చమైన తెలుగు దేశం యొక్క ఆహార అలవాట్లు, పూజలు, ఆచారాలు, సంప్రదాయాలు, బంధుత్వాలు, ఆప్యాయతలు, ఏదీ వదలకుండా మనం ఇంటికి దగ్గరగా, మనం పెరిగిన వాతావరణానికి దగ్గరగా ఉంటాము. మరి పిల్లలు మాత్రం తెలీకుండానే వారు బయట చూస్తున్న లోకానికి అనుగుణంగా మారే పరిస్థితి రావచ్చు. బయట ప్రపంచాన్ని మనం మార్చలేకున్నా...మనకై మనం సృష్టించుకున్న మన ఫ్రెండ్స్, సర్కిల్, కమ్యూనిటీ పరిధిలో మన పిల్లల వయసు వాళ్ళందరూ కలిసే కదా ఉండేది. అంతవరకూ మన చేతిలోకి తెచ్చుకుంటే, కాస్త తక్కువ స్ట్రగుల్ అయ్యే అవకాశం ఉంది.



మనం పెరిగిన వాతావరణం గుర్తు తెచ్చుకుంటే, వ్యక్తిత్వపరంగా ఒక టీనేజర్ మానసిక స్థితిని చుట్టూ ఉన్న సమాజం ఎక్కువ ప్రభావితం చేసేది. అమ్మా, నాన్నలు మన మీద పెట్టుకున్న నమ్మకం ఎట్టి పరిస్థితుల్లోనూ వమ్ము కావద్దన్న ఆత్మబలాన్ని ఏ ఆకర్షణా ప్రభావితం చేసేది కాదు. మనం కూడా మన పరిధిలో పిల్లలపై సోషల్ ప్రెషర్, ఫ్యామిలీ ప్రెషర్ పెంచటం, అది పీర్ ప్రెషర్ ని అధిగమించేంతలా ఫీడ్ చేయగలిగితే మనకు నచ్చిన పద్ధతిలోనే పిల్లలను mould చేయగలిగే అవకాశముంది.

మనం వాళ్లలో మనకు కావాల్సిన నైతిక విలువలు ఇంజెక్ట్ చేస్తూ, ఎట్టి పరిస్థితుల్లో పిల్లలు మన నమ్మకాన్ని వమ్ము చేయలేని నైతిక బలాన్ని కలుగజేయాలి. It's all about Positive Parenting. వారి వ్యక్తిత్వాన్ని అభినందిస్తూ, మనం ఆశించే విలువలకు అనుగుణంగా mould చేస్తూ... పరిస్థితుల్లో కొంతైనా మార్పు తేగలుగుతాము. ఉదాహరణకి ఒక 9,10 యేళ్ళ అమ్మాయికి/అబ్బాయికి అప్పుడప్పుడే లోకం పరిచయమవుతూ ఉంటుంది. అలాంటి చిన్న వయసులోనే, "I'm



proud of you my dear, ఫలానా ఆంటీ, నిన్నెంతగా పొగిడిందో తెలుసా? నీ తోటివారికన్నా నీవు చాలా మెచ్యూర్డ్ గా ఉంటావనీ, మంచి ఏదో, చెడు ఏదో నీ అంత బాగా ఎవరూ అనలైజ్ చేయవనీ...అబ్బా! ఎంత మెచ్చుకుంది?! మాకు తెలుసనుకో కానీ, ఆంటీకెలా తెలిసిందీ విషయం?!" అంటూ చక్కని పాజిటివ్ మాటలు చెప్తే ఆ క్షణాన, ఆ వయసులో ఉన్న పిల్లలకు అంతకంటే గొప్ప అమేజింగ్ విషయం ఏదీ ఉండదు. Really? I Don't know?! అంటూ స్టయిల్ గా భుజాలు ఎగరేసి వదిలేసినా, ఇంకా వినాలని ఉత్సుకత చూపినా...జాగ్రత్తగా గమనిస్తే ఆ కళ్ళలో మెరుపు మాత్రం మీ దృష్టి దాటిపోదు!
అదే చిన్న విత్తనమవ్వచ్చు వృక్షరాజమంత గొప్ప వ్యక్తిత్వం అలవడేందుకు!

కొన్ని రోజుల తర్వాత ఇవే మాటల్ని కాస్త తిప్పి చెబుతూండాలి. క్రమంగా పిల్లలను ఒక "మంచి అమ్మాయి/అబ్బాయి" అనే ఇమేజ్ చట్రంలో బంధించాలి. ఈ రకమైన మాటలు వారిలో తెలీకుండానే తాము మంచి,చెడు గుర్తిస్తున్నామని చుట్టూ ఉన్న సమాజం భావిస్తుందన్న నమ్మకాన్ని కలిగించాలి. ఈ మాటల ద్వారా వారిపై మనకు అచంచల విశ్వాసముందన్న నమ్మకాన్ని వారిలో కలిగించాలి. క్రమంగా, వాళ్ళకి ఆ మెచ్యూర్డ్ బాయ్/ గాళ్ అనే ఇమేజ్ తమపై తమకి ఆత్మవిశ్వాసాన్ని కలుగజేస్తుంది. నైతిక బలాన్ని ఇస్తుంది... మంచికి ఉండే గొప్పదనమే అది. ఒక్కసారి మంచి అనిపించుకున్నామా, చెడు అని మనసు భావించిన వైపు తొంగిచూడటానికైనా మనసు గట్టిగా మొరాయిస్తుంది. చెడు అనే పదానికి నిర్వచనం అనేది సంస్కృతి సంస్కృతికీ మారవచ్చు. మనకు చెడు అనిపించేది మిగతా సంస్కృతుల వారికి మామూలు విషయమవ్వచ్చు. కనుక సున్నితమయిన ఈ తేడా ని పిల్లలకు హుందాగా చెప్పాల్సి ఉంటుంది. ఈ రకంగా వారికి మన సంస్కృతి మటుకు చెడు ఏంటో చెబుతూ, దాని వల్ల కలిగే దుష్పరిణామాలు ఒక ఫ్రెండ్ లా, మెల్లిగా చెబుతూనే మంచిభావాలు పెంపొందించాలి. మంచి తప్ప మనకు నచ్చని వాటి వైపు తిరగకుండా పాజిటివ్ గా కట్టడి చేయాలి. మనమే కాకుండా, మన ఫ్రెండ్స్ పిల్లలకి కూడా మధ్య మధ్యలో కలిసినప్పుడల్లా... చిన్ని బుర్రలకి మంచిని ఇంజెక్ట్ చేస్తుండాలి. ఇలా క్రమంగా మన పిల్లలు, చుట్టూ ఉన్న పిల్లలలో మన తరహా సంస్కృతిని మాత్రమే accept చేసేలా...మనదంటూ ఒక చిన్ని లోకాన్ని సృష్టించుకుంటే పేరెంట్స్ కి పిల్లలకి మధ్య మానసిక సంఘర్షణ తగ్గే అవకాశముంది. ప్రతీ అమ్మాయి/అబ్బాయికీ ఒక్కో మనస్తత్వముంటుంది. సమస్యకి సమాధానం, పరిష్కారమంటూ ఇదమిద్ధంగా



లేనప్పుడు, మనకు వర్క్ అవుతుందనుకున్న పద్ధతిని పాటించి చూడటంలో తప్పు లేదు కదా! అసాధ్యాలను సుసాధ్యాలుగా చేసిన తరం మనది. అలవోకగా ఖండాలు దాటగలిగిన తరం మనది. ఇన్నేళ్ళ తర్వాత వాళ్ళకు నచ్చేట్టుగా మనం మారాల్సిన అవసరం రాకుండా... మన చేతుల్లో పెరుగుతున్న చిట్టి తల్లులను/ చిట్టి తండ్రులను...మనకు నచ్చినట్టుగా మార్చుకోలేమా? ప్రయత్నించి చూస్తే సాధ్యం కానిది లేదనే నమ్ముదాము. ఆందోళనా పర్వాన్ని ఆత్మీయసమీరంతో కాస్తయినా అడ్డుకుందాము. మన పెంపకం పద్ధతులు మనకీ, వారికీ ఉభయ వైపులా ఆనందదాయకంగా ఉండేలా పాజిటివ్ గా మలుచుకుందాము! మరి మళ్ళీ కలుద్దాము, వచ్చే సంచికలో! అంతవరకూ... ఇదిగోండి... మీతో ఈ శుభాకాంక్షలు ఉంచండి - Happy Mother's day! Enjoy the motherhood that empowered with pampering and bit of champering times. Cherish the pride of being positive mom!

నమస్తే! - By: Deepthi Pendyala

# Winter Sports-2014 Results

| EVENT | SUB Category | Winners | Runner Up's |
|---|---|---|---|
| **Chess** | | | |
| | **Chiru taram**<br>Ages 10 and Below | Saketh Kalikiri | Sushanth Koppula |
| | **Bhavi taram**<br>Ages Above 10 | Kushal Kothapalli | Vignesh Gogineni<br>Vishnu Avanthsa |
| **Carroms** | | | |
| | **Chinnari taram** | Alekhya Kondrugunta | Vignesh Gogineni |
| | **Men's Singles** | Ramesh Pulapaka | Raju Dhavileswarapu |
| | **Women's Singles** | Sudha Avasarala | Smitha Sadineni |
| | **Doubles** | Raju Dhavileswarapu<br>Harish Bondalapati | Narendra Kondragunta<br>Raman Abbu |
| **Quiz Competition** | | | |
| | **Chiru taram**<br>Ages 10 and Below | Shriya Pendyala | Vihaan Vulpala |
| | **Bhavi taram**<br>Ages above 10 | Sathvik Vojjala | Vignesh Gogineni |
| **Hoola Hoops** | | | |
| | **Girls Only** | Akshaya Ambati | Manasvi Guduru |



# Dempsey & Siders Insurance Agency

*Providing first class solutions for all of your individual, family, and business insurance needs.*



Dempsey & Siders INSURANCE AGENCY

Dempsey & Siders INSURANCE AGENCY

Dave Genton, CIC
6725 Miami Avenue, Suite 102
Cincinnati, Ohio 45243
(513) 936-4112
dgenton@dempsey-siders.com
www.dempsey-siders.com

# Dance Classes & Music Lessons for All Ages



**Dance Classes**

- Jazz · Tap · Ballet
- Hip-Hop · Bollywood
- Latin/Salsa · Irish Step
- Angelina Ballerina

**Music Lessons**

- Piano · Voice · Guitar
- Drums · Saxophone
- Flute · Strings
- Clarinet · Brass

**Preschool Music & Dance**

CALL 829-2345 for a Risk-free Introductory Lesson!

WEST CHESTER ACADEMY OF MUSIC AND DANCE

*8374 Princeton Glendale Rd., West Chester, OH*

**www.wcaomd.com**

SHAFIQUE GHASLETWALA
969 Reading Rd
Suite D
Mason, OH 45040

## Ruby Travels LLC

"We will show you the world."
Air • Cruises • Tours • Packages

Phone: 513-204-2838
513-309-0765
Fax# 513-672-0014
Open 7 Days A Week
E-mail: rubytravelsagency@yahoo.com

## BOMBAY GROCERS INC

Quality Indian Groceries

**11965 Lebanon Rd**
**Sharonville, OH 45241**
**Phone : 513-733-5050**
**Fax : 513-733-1302**

**Business Hours.**
**OPEN 7 DAYS A WEEK**
**9 AM TO 9 PM**

Comey & Shepherd REALTORS

CABR Circle of Excellence

Cincinnati Magazine FIVE STAR
Real Estate Agent Award Winner



**Barry Kaplan**

7870 E. Kemper Road, Suite 100
Cincinnati, OH 45249

Phone: 513-368-9000
Fax: 513-297-4257
E-mail: Barry@BarryKaplan.net

comey.com

NIVA GROCERS
Open 7 days from 11AM to 8:30 PM
$5.00 off
When you spend $50* or more

6182 Tylersville Rd.
Mason, OH 45040
(513) 234–0888

11974 Lebanon Rd.
Sharonville, OH 45241
(513) 563-6482

* Rice and atta not included

NIVA GROCERS
Open 7 days from 11AM to 8:30 PM
$2.00 off
When you spend $25* or more

6182 Tylersville Rd.
Mason, OH 45040
(513) 234–0888

11974 Lebanon Rd.
Sharonville, OH 45241
(513) 563-6482

* Rice and atta not included

# FOR ALL OF YOUR REAL ESTATE NEEDS CALL PRIYA SANGTANI 513-460-9969



3767 Marble Ridge Lane
Mason



7987 Simpson Creek Way
Deerfield Twp.



4285 Placepointe Drive
Mason



8624 Charleston Creek Drive
Deerfield Twp.



6415 Evergreen Court
Mason



4268 Springfield Lane
Mason



3235 Armont Court
Deerfield Twp.



3894 Windyhollow Way
Mason



6789 Charleston Park Drive
Deerfield Twp.



7694 Plantation Drive
Deerfield Twp



6961 Summer Field Drive
Mason



723 Western Row Rd
Mason



**Priya Sangtani**
Executive Sales Vice President

Direct: (513) 460-9969
Office: (513) 489-2100
Fax: (513) 297-7412
E-mail: psangtani@comey.com
Web: comey.mobi/priya

Comey & Shepherd REALTORS®




**Dr. SHYAM ALLAMANENI & RADHIKA**

*Wish All TARANGiNi Members*

**HAPPY UGADI!**

# Dr. RangaSai Brahmamdam

*Wishes all*

*TARANGiNi Members...*

# A Happy Ugadi!


Accounting
Business Consulting
Payroll
Tax
We work hard to provide you peace of mind.
Professional
Accounting & Consulting LLC
Certified Public Accountants
Accounting | Income Tax | Business Consulting
Satish Gangam, CPA, ACA
6406 Thornberry Ct, #220A
Mason, OH 45040
satishcpa@pafohio.com
Tel: 513-587-4000
Fax: 513-672-9478

# Dental Care for the whole family

OPTIMAL FAMILY DENTAL



Dr. Meera Thunga, DDS

969 Reading Rd. Ste. J, Mason, OH 45050
www.ofdental.com
smile@ofdental.com

**PHONE: 513-770-0063**




GEMINI JEWELERS
MANUFACTURERS & WHOLESALERS OF EXQUISITE 22K JEWELRY
RADO SWITZERLAND
4836 Business Center Way
Cincinnati, OH 45246
513 - 874 - 9303
One mile north of Tri County Mall on SR 747
"Of what worth is a creation if it can't put a sparkle in your eyes and a song in your heart"
RADO
jubilé
40-45% off msrp
Gold
Kundan
Designer
Diamond
Open Polki
Polki Kundan
Ruby, Emerald
Sapphire & Pearls
Largest Manufacturer and Wholesaler in the USA